# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

ఆదివారం ఫిబ్రవరి 18 2024 పేజీలు : 8






## ప్రశ్న శ్రీహరి

2

- గగనతలంలో ఘనవిజయం
- జీఎస్ఎల్వీ-ఎఫ్ 14 ప్రయోగాన్ని విజయవంతం
- జీఎస్ఎల్వీ ఎఫ్14 ప్రయోగం విజయవంతం
- నింగిలోకి చేరిన ఇన్సాట్-3డీఎస్ ఉపగ్రహం
- సంబరాల్లో మునిగితేలిన యంత్రాంగం





# వామ్మో... వెల్లుల్లి!

- కొండెక్కిన వెల్లుల్లి ధర.. కిలో ధర:రూ.500
- వెల్లుల్లికి భారీగా పెరిగిన డిమాండ్..
- రూ. 200 నుంచి రూ.500 అమాంతం పెరిగిన వెల్లుల్లి ధర
- క్రమ క్రమంగా పెరుగుతున్న వెల్లుల్లి
- దీనికి తోడు నిత్యావసరాల ధరలు
- సామాన్యులకు చుక్కలు




"వెల్లుల్లి తింటేనే కాదు .. కొన్నా కూడా ఇప్పుడు జేబుకు చిల్లుపడుతుంది. వంటింటి మహారాణిగా పేరొందిన ఉల్లిపాయ ఉన్నప్పటికీ దీనితో పాటు వెల్లుల్లిని కూడా ప్రధానంగా వాడుతుంటాము. ఇపుడు ఎక్కడ చూసినా ఇదే టాపిక్.. వెల్లుల్లి ఇప్పుడు సామాన్యుడుకి అందుబాటులో లేకుండాపోయింది. రెండు నెలల క్రితం 170 నుంచి 200 ఉన్న వెల్లుల్లి ఇప్పుడు ఏకంగా రూ.500 చేరింది. దీంతో వ్యాపారులే కాకుండా, వినియోగదారులు సైతం వామ్మో వెల్లుల్లి బెంబేలెత్తిపోతున్నారు. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలతో పాటు మన రాష్ట్రంలోని కర్నూలు నుంచి ఏడాది మొత్తం దిగుబడి అయ్యే వెల్లుల్లిని సామాన్యులు కొనలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరి ఇప్పటికైనా వెల్లుల్లి తగ్గుతుందో లేక మరింత పెరుగుతుందోనంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు."

తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్)

వివరాలు 2 లో

# ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు బాధ్యతగా పనిచేయాలి



- కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి. లక్ష్మీ శ
- ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా పోలీస్ సెక్టోరల్ అధికారులు పని చేయాలి : ఎస్పీ మలిక గార్గ్


తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్)

ప్రతి ఎన్నికలు కొత్తగా జరుగుతున్నట్లుగా భావించి బాధ్యతగా, అప్రమత్తంగా హ్యాండ్ బుక్ లో ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు, ఎప్పటికప్పుడు వచ్చే మార్గదర్శకాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 అప్రమత్తంగా నిర్వర్తించాలని సెక్టోరల్ అధికారులు, పోలీస్ సెక్టోరల్ అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల

....మిగతా 2లో



ప్రజాప్రశ్న ఆదివారం 18 ఫిబ్రవరి 2024



## భళా ఇస్రో

***భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో రాకెట్ ను విజయవంతంగా ప్రయోగించింది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్(శ్రీహరికోట) నుంచి శనివారం సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్14 వాహక నౌక ఇన్శాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లింది. సతీష్ ధవన్ స్పేస్ సెంటర్లో సంబరాలు మిన్నంటాయి. షార్లోని రెండో ప్రయోగవేదిక నుంచి జీఎస్ఎల్వీ ఎఫ్14 ప్రయోగాన్ని శనివారం సాయంత్రం 5.35 గంటలకు విజయవంతంగా ప్రయో గించారు. ఈ ప్రయోగాన్ని 18.47 నిమిషాల్లోనే ముగిం చి 2,275 కిలోలు బరువు కలిగిన ఇన్శాట్-3డీఎస్ ఉప గ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. కా సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఇనాట్-3 సిరీస్లో మూడో ఉపగ్రహాన్ని ప్రయోగిం చారు. వాతావరణ పరిశోధన, విపత్తుల గురించి ముం దస్తు సమాచారాన్ని అందించేందుకు ఉపయోగపడే ఉప గ్రహాన్ని ప్రయోగించారు. ఈ ఉపగ్రహం ఐదు నుంచి పదేళ్ల వరకు సేవలను అందిస్తుంది.***

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** అంతరిక్ష రంగంలో మన శాస్త్రవేత్తలు సత్తా చాటారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో ప్రయోగాన్ని విజయ వంతంగా నిర్వహించింది. వాతావరణ పరిస్థితులపై అధ్యయనం కోసం చేపట్టిన ఇన్శాట్–3డీఎస్ ఉపగ్రహ ప్రయోగం విజయవంతం అయింది. అగ్రరాజ్యాలకు ధీటుగా ప్రయోగాలను చేపడుతూ దేశ కీర్తిప్రతిష్టలను నలుమూలల చాటిచెప్పి ఇస్రో జీఎస్ఎల్వీ–ఎఫ్ 14 ప్రయోగాన్ని విజయంతంగా చేపట్టింది. వాతావరణ అంచనాతో పాటు విపత్తుల హెచ్చరికలు, భూమి, సముద్ర ఉపరితల పర్యవేక్షణ, ప్రకృతి విత్తులను పసిగట్టగలిగేలా రూపొందించిన ఇన్ శాట్ 3డీఎస్ ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. 5 నుండి 10 ఏళ్ల పాటు ఈ ఉపగ్రహం సేవలు అందించనున్నట్లు ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడించారు. ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేసిన శాస్త్రవేత్తలను ఆయన ప్రత్యేకించి అభినందించారు.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో రాకెట్ను విజయవంతంగా ప్రయోగించింది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్(శ్రీహరికోట) నుంచి శనివారం సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్వీ–ఎఫ్ 14 వాహక నౌక ఇన్శాట్–3డీఎస్ ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లింది. 18.46 నిమిషాల అనంతరం 2,275 కిలోల బరువు ఈ ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇన్శాట్–3 డీఎస్ ను వాతావరణ పరిశీలనలను మెరుగుపరచడానికి, భూమి, సముద్ర ఉపరితలాలను పర్యవేక్షించడానికి రూపొందించారు. తద్వారా వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరిక వ్యవస్థలను మెరుగుపరుస్తుంది. ప్రస్తుతం కక్ష్యలోని ఇన్శాట్–3డీ, ఇన్శాట్–3డీఆర్ ఉపగ్రహాలతో కలిసి ఇది పనిచేస్తుంది. ప్రయోగం విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తలు, సిబ్బందికి చైర్మన్ సోమనాథ్ అభినందనలు తెలిపారు. ఇన్శాట్–3డీఎస్ఈ భూ, సముద్ర వాతావరణంపై కచ్చితమైన సమాచారం అందుతుందన్నారు. జీఎస్ఎల్వీ–ఎఫ్ 14 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ వాహకనౌక 2,275 కిలోల బరువు గల వాతావరణ ఉపగ్రహం ఇనాశాట్–3డీఎస్ ను నిర్ణీత కక్ష్యలో ప్రవేశ పెట్టింది. తిరుపతి జిల్లా సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి ఇవాళ సాయంత్రం 5.35 గంటలకు దీనిని ప్రయోగించారు. పదేళ్ల పాటు ఈ ఉపగ్రహం సేవలందించనుంది. గతంలో ప్రయోగించిన ఇన్శాట్3డీ, ఇన్శాట్3డీఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగానే ఇన్ శాట్ 3డీ ఎస్ని పంపించారు. సుమారు 2,275 కిలోల బరువైన ఇన్ శాట్3డీఎస్ ఉపగ్రహంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పేలోడ్లున్నాయి. ఈ పేలోడ్లు వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరికల కోసం మెరుగైన వాతావరణ పరిశీలన, భూమి, సముద్ర ఉపరితలాల పర్యవేక్షణ విధులను చేపడతాయి.

# వామ్మో వెల్లుల్లి..!

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్)**

నిత్యం వండే వంటల్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ తప్పనిసరిగా ఉండాల్సిందే. లేదంటే ప్రతి వంట కు టెస్ట్ రాదు. చాలామంది అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయకుండా వంట చేరారు.అలాంటి వెల్లుల్లికి ఇప్పుడు భారీగా డిమాండ్ పెరిగింది. రేట్లు రెండింతలు అయ్యాయి. సామాన్యుడు కొనలేని పరిస్థితి ఏర్పడింది. వెల్లుల్లి ధరలు ఆకాశాన్నంటాయి. మార్కెట్లో అల్లం వెల్లుల్లి ధరలు ఘాటెక్కిస్తున్నాయి. ప్రతి కూరలో, ఇతర అవసరాలకూ ఇంట్లోనూ అల్లం,వెల్లుల్లి ని ఎక్కువగా వినియోగిస్తాం. అందుకు తగ్గట్టుగానే దాని ధర సైతం పెరుగుతోంది. నెల రోజుల క్రితం కిలో వెల్లుల్లి80రూపాయలు పలికింది. ప్రస్తుతం హెూల్సేల్ మార్కెట్లోనే కిలో 450 నుంచి 500రూపాయలకు చేరింది. రిటైల్ మార్కెట్లో మాత్రం 430 రూపాయలు పలుకుతోంది తిరుపతి జిల్లాలోని బహిరంగ మార్కెట్ లో వెల్లుల్లి ఘాటెక్కింది. కేజీ వెల్లుల్లి రూ. 500కు చేరుకోవడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. గతేడాది కేజీ రూ. 25 నుంచి రూ. 30 ధర లభించడంతో నష్టాలు చవిచూసిన వెల్లుల్లి రైతులుఈ ఏడాది సాగు తగ్గించడంతో ఉత్పత్తి లేక ధరలు భారీగా పెరిగాయి. డిమాండ్ కు సరిపడా సరఫరా లేక వినియోగదారులకు చుక్కలు చూపిస్తునాయి. పావుకేజీ వెల్లుల్లి రూ. 100 నుంచి రూ. 160వరకు విక్రయిస్తున్నారు.

వంటల్లో నిత్యం వాడే అల్లం, వెల్లుల్లి ధరలు పెరగడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. మళ్లీ ఆహార ద్రవ్యోల్బణం వ్యక్తమవుతోంది. పెరుగుతుందేమోననే ఆందోళన వర్షాలకు వెల్లుల్లి పంట నీట మునగడం, మార్కెట్లో నిల్వలు తగ్గుతుండడం వల్లే ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. కొత్త పంట మార్కెట్ కు చేరడానికి బాగా ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఉల్లి, వెల్లుల్లి ఎక్కువగా పండించే మహారాష్ట్రలోని నాసిక్, పూణే ప్రాంతాలలో ఇటీవల భారీ వర్షాలు కురిశాయి. దీంతో వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఉల్లి, వెల్లుల్లి దిగుబడి భారీగా పడిపోయింది. దీంతో వ్యాపారులు ప్రస్తుతం గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ల నుంచి వెల్లుల్లి దిగుమతి చేసుకుంటున్నారు. మరో మూడు నెలల దాకా ఇవే ధరలు కొనసాగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

> *వేసవికాలం రాకముందే నిత్యావసరాల ధరలు మంటెక్కిస్తున్నాయి. రేట్లు ఆకాశాన్ని తాకడంతో సామాన్యుల జేబులు ఖాళీ అవుతున్నాయి. కొద్ది నెలల కిందట కొండెక్కిన ఉల్లి, టమాటా ధరలు దిగి వచ్చాయి. అయితే, ప్రస్తుతం వెల్లుల్లి మాత్రం జనాలకు చుక్కలు చూపిస్తోంది. నిత్యం వంటల్లో అల్లం, వెల్లుల్లి తప్పనిసరి. లేదంటే ఆ కూర రుచిగా ఉండదు. కానీ, ప్రస్తుతం వెల్లుల్లి కిలో 500పై మాటే పలుకుతోంది. దీంతో వంటి గది నుంచి వెల్లుల్లి మాయమయ్యే పరిస్థితి నెలకుంది. గత కొన్ని రోజులుగా ధరలు రెట్టింపయ్యాయి. వాస్తవానికి గత సంవత్సరానికి మధ్య నుంచి తిరుపతి జిల్లా వ్యాప్తంగా వెల్లుల్లి ధరలు పెరుగుతూ వస్తున్నాయి. అయితే ప్రజలు ధరలు చూసి ఖంగు తింటున్నారు.* ”

# ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు బాధ్యతగా పనిచేయాలి

**మొదటిపేజీ తరువాయి**

అధికారి డా.జి. లక్ష్మీ శ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ లోని శ్రీనివాస ఆడిటోరియం నందు సెక్టోరల్ అధికారులు, పోలీస్ సెక్టోరల్ అధికారులకు సంయుక్తంగా వారి విధులపై, బాధ్యతల పై కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి గారు ఎస్పీ తో కలిసి స్వయంగా శిక్షణ ఇచ్చి ఈవీఎంల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ మన భారత దేశంలో అత్యంత పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందనీ, పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలకు ఒకే సారి ఎన్నికలు జరగనున్నాయని, మన తిరుపతి జిల్లాలో మొదటి సారి సార్వత్రిక ఎన్నికలు 2024 జరుగుతున్నాయని, సెక్టోరల్ అధికారులు, పోలీస్ సెక్టోరల్ అధికారులు వారి పరిధిలోని 5 నుండి పది పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సెక్టోరల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిశీలన మొదలుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసి ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచే వరకు సెక్టోరల్ అధికారులు కీలక బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఒక్కొక్క సెక్టోరల్ అధికారి తమకు అప్పగించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో విధులను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తు.చ తప్పకుండా నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. సెక్టోరల్ అధికారులు ఎన్నికల కమిషన్ హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదివి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నిర్దేశించిన విధుల మేరకు ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారికి, జిల్లా యంత్రాంగానికి తప్పనిసరిగా అప్డేట్ తెలియచేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించు కునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీపోల్ కు తావు లేకుండా పక్కాగా పనితీరు ఉండాలని సూచించారు. స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్పీ మలిక గార్గ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పరిరక్షణ, గతంలో ఎన్నికల నిబంధనల అతిక్రమన జరిగిన పోలింగ్ కేంద్రాలు, క్రిమినల్ యాక్టివిటీ ఉన్న ప్రాంతాల్లో నిఘా, బైండోవర్, ఒక వర్గానికి చెందిన ప్రజలను ఓటు వేయనీకుండ ఆపే అవకాశం ఉన్న ప్రాంతాల్లో అవగాహన కల్పించి ప్రజల్లో భరోసా కల్పించి ప్రశాంత వాతావరణంలో, నిష్పాక్షికంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. లా అండ్ ఆర్డర్ పక్కాగా ఉండేలా చూడాలని తెలిపారు. జెసి శుభం బన్సల్ మరియు రిటర్నింగ్ అధికారి వెంకటగిరి, తిరుపతి ఈఆర్ఓ అదితి సింగ్ మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**సెక్టోరల్ అధికారులు చేయవలసిన ముఖ్యమైన విధులు**

నార్మల్, క్రిటికల్, వల్నరబిలిటి పోలింగ్ కేంద్రాలను గుర్తింపు వాటి మ్యాపింగ్ తో పోలీస్ సెక్టర్ అధికారులతో కలిసి ముందుగానే సదరు గ్రామాలను సందర్శించి ప్రణాలికలు ఆ మేరకు తయారీతో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని తెలిపారు. తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ముందుగానే సందర్శించి ఎన్నికల ప్రక్రియకు కావాల్సిన పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, ఫర్నిచర్, వీల్ చైర్స్, విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, అప్రోచ్ రోడ్లు, వెబ్ క్యాస్టింగ్ చేయుటకు అవసరమైన విద్యుత్ ఇంటర్నెట్, సెల్ నెట్వర్క్ సిగ్నల్ సౌకర్యాలు ఉన్నాయా లేవా అని పరిశీలించి రిపోర్టు అందుబాటులో ఉండేలా పోలింగ్ కేంద్రాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ( ఎం సి సి ) సక్రమంగా అమలు అయ్యేలా చూడాలి.

ప్రజాప్రశ్న
ఆదివారం 18 ఫిబ్రవరి 2024

# ప్రతి విద్యార్థి శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహన ఉండాలి



▶ నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసించాలి

▶ సైన్స్ ఎక్స్పోలో ముఖ్య అతిథులు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ప్రతి విద్యార్థి శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహన తో నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసించాలని నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎండి మసూద్ అహ్మద్, డి ఆర్ డబ్ల్యు కళాశాల అధ్యాపకులు సౌజన్య, గాయత్రిలు విద్యార్థులకు సూచించారు. శనివారం గూడూరు పట్టణంలోని రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎక్స్ ప్రో ను (విజ్ఞాన ప్రదర్శన ను)నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగానాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎండి మసూద్ అహ్మద్, గూడూరు డిఆర్డబ్ల్యు కళాశాల అధ్యాపకులు గాయత్రి సౌజన్య రవీంద్ర భారతి పాఠశాల డీన్ శ్రీనివాసులురెడ్డి లు పాల్గొన్నారు.ముందుగా సైన్స్ ఎక్స్ ప్రో(విజ్ఞాన ప్రదర్శనను)పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ శావణి ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిదులు మాట్లాడుతూ ప్రతివిద్యార్థి నై పుణ్యంతో కూడిన విద్యను అభ్యసించి పాఠశాల'కు తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని చెప్పారు. సైన్స్ ఎక్సీప్రో లో నైపుణ్యం చూపించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతి ప్రధానంచేసినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర, తల్లిదండ్రులువిద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.



# బర్డ్ ఫ్లూ నివారణకు విస్తృతంగా చర్యలు



▶ జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్ ) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో విస్తృతంగా బర్డ్ ఫ్లూ నివారణ చర్యలను జిల్లా యంత్రాంగం చేపట్టింది. జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు ఆధ్వర్యంలో పశు వైద్యాధికారులు సిబ్బంది, ఆధ్వర్యంలో గుమ్మల్లదిబ్బ, దామరమడుగు, చాటగొట్ల గ్రామాలలో రాపిడ్ బృందాలతో పర్యటించి బర్డ్ ఫ్లూ నివారణ చర్యలు చేపట్టారు. చాటగొట్ల సమీపంలోని కోళ్ళ ఫారం షెడ్ ను పంచాయితీ అధికారులు మూసి వేయించారు. అలాగే పలు గ్రామాలలో చికెన్ దుకాణాలను మూసివేయించి, గ్రామాలలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. కోళ్ళ వ్యాధులను వ్యాప్తి చెందకుండా 344 కోళ్లను చంపి వేసినట్లు, కోడి గుడ్లను పగలగొట్టినట్లు జెడి తెలిపారు. అలాగే 3 రోజుల పాటు చికెన్ దుకాణాలను తెరవకూడదని, ప్రజలు కూడ అప్రమత్తంగా ఉంటూ కోడి మాంసం వినియోగించరాదని తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జెడ్పీ సిఈఓ కన్నమ నాయుడు ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం పంచాయితీ పరిధిలో పలు గ్రామాలలో పర్యటించి చికెన్ దుకాణాలను తెరవకుండా చర్యలు చేపట్టి, ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా పంచాయితీ అధికారి సుస్మిత ఆధ్వర్యంలో పొదలకూరు మండలం లోని 24 పంచాయితీలలో బ్లీచింగ్ చల్లడం , పరిసరాలను శుభ్రం చేయడం వంటి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామలలోకి కోళ్ళను తరలించకుండా చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు డీపీఓ తెలిపారు.

# ఉద్యోగఉపద్యులకు రావలసిన 12వ పీఆర్సీ వెంటనే చెల్లించాలి-ఏపీ జేఏసీ

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఉద్యోగ ఉపాధ్యాయుల కు రావలసిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి 12వ పి ఆర్ సి ని ప్రకటించాలని ఏపీ జెఎసి నాయకులు శ్రావణ్ డిమాండ్ చేశారు గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఉపాధ్యాలు నిరసన కార్యక్రమం నిర్వహించారు ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ టీచర్స్ వర్కర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు జేఏసీ గూడూరు చైర్మన్ శ్రావణ్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఉద్యోగుల ఖాతాల్లో ఉన్న జిపిఎఫ్ నగదును కూడా తీసుకోలేకపోతున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చిరంజీవి ,బాబు ,శ్రీనివాసులు ,సుధీర్, సుబ్రహ్మణ్యం రాజు, ఆధార్ భాష తదితరులు పాల్గొన్నారు.




# ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు

– రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శనివారం చేపట్టిన ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావడంపై రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ -ఎఫ్14 ద్వారా ఇన్‌శాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టడం దేశానికే గర్వకారణమన్నారు. వాతావరణ మార్పులపై ఈ ఉపగ్రహం పరిశోధించనుందని అన్నారు. ఈ ఘనత సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ప్రయోగంతో ఇస్రో అంతరిక్ష రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానం సాధించిందని చెప్పారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని విభాగాలు సంసిద్ధంగా ఉండండి

▶ కమిషనర్ వికాస్ మర్మత్



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నగరపాలక సంస్థ పరిధిలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కార్పొరేషన్ లోని అన్ని విభాగాలు సమన్వయంగా విధులు నిర్వహించి, ప్రణాళికాబద్ధంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఎలెక్టోరల్ రిటర్నింగ్ ఆఫీసర్ / కమీషనర్ వికాస్ మర్మత్, అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులను కల్పించి, ప్రజలంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పరిసరాలు, ప్రాంగణాలలో పారిశుధ్య, ఆరోగ్య నిర్వహణ పనులను చేపట్టి ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఎన్నికల సమయములో నిర్వహించవలిన వివిధ పనులను ముందస్తుగా పూర్తి చేసేందుకు వివిధ విభాగాల నుంచి అధికారులు, సిబ్బందిని వివిధ బృందాలుగా ఏర్పాటు చేసి జిల్లా యంత్రాంగమునకు అనుసంధానంగా విధులు నిర్వహించేలా ఉత్తర్వులు తయారు చేయవలసినదిగా కమిషనర్ సూచించారు. ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది అత్యంత క్రమశిక్షణగా తమకు కేటాయించిన విధులను నిర్దేశించిన స్థాయిలో నిర్వర్తించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలకసంస్థ కార్యాలయంలో పనిచేయుచున్న ఇండోర్ / అవుట్ డోర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
ఆదివారం 18 ఫిబ్రవరి 2024

# తిరుపతిని రాష్ట్ర రాజధాని చేయాలి



▸ మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ డిమాండ్

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర రాజధానిగా తిరుపతిని ప్రకటించాలని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. శని వారం గూడూరు పట్టణంలోని గాంధీ బొమ్మ వద్ద కాంగ్రెస్ పార్టీ తిరుపతి మాజీ కేంద్రమంత్రి , మాజీ ఎంపీ చింతామోహన్ ప్రదర్శన నిర్వహించారు. తిరుపతిని రాజధాని చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ రాజధాని అంశంలో ఆంధ్రప్రదేశ్‌కు మొదటి నుండి అన్యాయం జరుగుతోందని తెలిపారు. మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి వచ్చినపుడు ఎన్జీ రంగా తిరుపతిని రాజధానిగా చేయాలని ప్రతిపాదన చేస్తే అప్పటి రాజకీయాల్లో బలవంతుడైన నీలం సంజీవరెడ్డి కోరిక మేరకు కర్నూలుకు తరలిపోయిందన్నారు. ఆ తర్వాత కర్నూలు నుంచి హైదరాబాద్‌కు రాజధాని వెళ్లిపోయిందని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు తుళ్లూరులో పెడితే.. ఇప్పుడు జగన్‌మోహన్ రెడ్డి మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడుతున్నారని విమర్శించారు. ఇప్పుడు హైదరాబాద్ రాజధానిగా మరికొంతకాలం వుండాలని కోరడం వైసిపి దివాళాకోరుతనం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని టిడిపి, వైసిపి భ్రష్టు పట్టించాయని విమర్శించారు. షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందన్నారు. చిరంజీవి మళ్లీ రాజకీయాల్లోకి రావాలని కోరారు. రాష్ట్ర విభజన అనంతరం తుళ్లూరులో రాజధాని అని ఇప్పుడు విశాఖలో రాజధాని అని ప్రకటించాయని అన్నారు. అందరికీ ఆమోద యోగ్యమైన తిరుపతిని రాజధాని చేయాలని ఈ ప్రాంతంలో లక్ష ఎకరాలు ప్రభుత్వభూమి అందుబాటులో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి షర్మిల రాకతో కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంట శ్రీనివాసులు రెడ్డి, గుంటమడుగు సుబ్బరామరాజు,పూల చంద్రశేఖర్ బ్రహ్మయ్య, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.




# చికెన్ ఆధారిత విక్రయాలు స్వచ్ఛందంగా ఆపేయండి

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** జిల్లాలో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాపిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్.యం. నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ల ఆదేశాల మేరకు చికెన్ షాపులను స్వచ్ఛందంగా మూసివేయాలని, ప్రజలంతా చికెన్ ఆధారిత ఆహార పదార్థాలను భుజించవద్దని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.వెంకట రమణ తెలిపారు. అధికారులతో కలిసి చిన్న బజారు సమీపంలోని చికెన్ మార్కెట్ ను ఆయన శనివారం తనిఖీ చేశారు. నిల్వ ఉన్న చికెన్ ను స్వాధీనం చేసుకుని, షాపులను మూయించారు. జిల్లా ఉన్నతాధికారుల



నుంచి తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు ఎవరూ చికెన్ విక్రయాలు, కొనుగోలు జరపరాదని డాక్టర్ హెచ్చరించారు. హోటళ్లు, రెస్టారెంట్ లు, బార్లు, కర్రీస్ పాయింట్లలో చికెన్ విక్రయాలు జరపడాన్ని నిషేధించామని తెలిపారు. ప్రత్యమ్నాయంగా చేపలు, మటన్, రొయ్యలు వంటి మాంసపు ఉత్పత్తులను ఆహారంగా వినియోగించుకోవాలని సూచించారు.పై ఆదేశాలను ఉల్లఘించే షాపులు, హోటళ్లు, రెస్టారెంట్లపై దాడులు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ వెంకట రమణ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆరోగ్య శాఖ సూపర్ వైజర్లు, శేషయ్య, సురేంద్రనాథ్, ఇన్స్పెక్టర్ లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు రాజకీయాల్లో ప్రకంపనలు

- వీపీఆర్ వెంటే వెళ్లేందుకు వైసీపీ కీలక నేత నిర్ణయం..
- నెల్లూరులో పలువురు కార్పొరేటర్లు, ఆయన అనుచరవర్గం కూడా వీపీఆర్ బాటలోనే
- ఆత్మీయులతో సమావేశం.. ముగిసిన చర్చలు
- ఒకటి రెండు రోజుల్లో వీపీఆర్ నిర్ణయం



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్ ) :** నెల్లూరు నగర నియోజకవర్గ సీటు విషయంలో ఏర్పడిన చిచ్చు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. తనను కనీసం సంప్రదించకుండా అభ్యర్థిని నిర్ణయించడం పై పార్టీ అధిష్ఠానం పై ఆగ్రహంతో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆ పార్టీని వీడనున్నారన్న సంకేతాలు స్పష్టంగా కనపడుతున్నాయి. వైసీపీ పెద్దలు వీపిఆర్ కు ఎంత నచ్చజెప్పిన ఆయనతో చర్చలు జరిపిన అవి సఫలీకృతం కాలేదు. ఎంపీ ఆదాల కూడా తన వంతు ప్రయత్నాలు చేసిన అవి సఫలీకృతం కాలేదు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తో పాటు పలువురు పెద్దలు విపిఆర్ తో భేటీ అయ్యేందుకు ప్రయత్నాలు చేశారు. మరో వైపు టీడీపీలోకి లో కీలకంగా వ్యవహరిస్తున్న నేతలు విపిఆర్ తో టచ్ లోకి వెళ్లారు.వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఏ నిర్ణయం తీసుకున్న ఆయన వెంట వెళ్లేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గంలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్న నేత నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ మేరకు తన వర్గంగా ఉన్న కార్పొరేటర్లు, అనుచర నేతలు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. అందరు కూడా ముక్తకంఠంతో విపిఆర్ తోనే నడవాలని నిర్ణయించారు. ఒకటి రెండు రోజుల్లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. నెల్లూరు నగర నియోజకవర్గంలో విపిఆర్ తో పాటు కీలకంగా ఉన్న నేత ఆయన అనుచర వర్గం పార్టీని వీడితే మాత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి నగరంలో కోలుకోలేని దెబ్బ తగిలినట్టే.



# ప్రజాసంక్షేమమే ధ్యేయంగా "సమరానికి సంసిద్ధం

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** మరికొన్ని రోజుల్లో రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. శనివారం నెల్లూరు గోమతి నగర్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన రానున్న ఎన్నికలు... బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ, ఓటర్ల జాబితాలపై విశ్లేషణ, తదితర ముఖ్య అంశాలపై 28 డివిజన్ల పరిధిలోని టీడీపీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. పలు కీలక అంశాలపై టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయ ణమాట్లా డుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సమరానికి సంసిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఎన్నికలకు సమయం చాలా తక్కువగా నేపథ్యంలో ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జడ్పీటీసీ ముప్పాళ్ల విజేతరెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు, తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సన్నిధిలో ఎంపీ చిరాగ్ పాస్వాన్



**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఎంపీ చిరాగ్ పాస్వాన్, తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు గాలిగోపురం వద్ద ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక ఐదువేల రూపాయల రాహు కేతుపూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకోగా, గురు దక్షిణామూర్తి సన్నిధి వద్ద ఎంపి చిరాగ్ పాస్వాన్, మరియు వారి కుటుంబ సభ్యులకు అలయ వేద పండితులు ఆశీర్వాదం ఇచ్చి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీ చిరాగ్ పాస్వాన్ మాట్లాడుతూ శ్రీకాళహస్తిదేవాలయం దేశంలోని ప్రసిద్ధి చెందిన శివాలయమని, తాను శ్రీకాళహస్తీశ్వరుని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం ఆనందంగా ఉందని, అయోధ్య దేశం గర్వించదగ్గ శ్రీరామ మందిరం బాలరాముని విగ్రహ ప్రతిష్ట, ఏర్పాటుచేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే సాధ్యమని,దేశంలోని ప్రతి ఒక్క హిందువు ఆయనకు రుణపడి ఉంటారని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో నరేంద్రమోది ఆధ్వర్యంలో బిజెపి400 స్థానాలు గెలుపొంది మరో మారు అధికారం చేపడతామని తెలియజేశారు.

# రైలు ఢీకొని ఒకరి మృతి

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** స్థానిక రైల్వేస్టేషన్ పరిధిలోని దివిపాళెం గ్రామ సమీపంలో రైల్వేగేటు వద్ద శనివారం ఓ వ్యక్తిని రైలు ఢీకొనడంతో మృతిచెందాడు. రైల్వే జీఆర్ పోలీ సుల కథనం మేరకు... చిల్లకూరు గ్రామానికి చెందిన ఆది నారాయణ(45) కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తు టాడు. శనివారం దివిపాళెం రైల్వేగేటు వద్ద పట్టాలు దాటు తుండగా గూడూరు నుంచి చెన్నై వెళుతున్న పినాకిని ఎక్స్ ప్రెస్ ఢీకొనడంతో మృతిచెందాడు. అదేవిధంగా స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని బొగ్గులదిబ్బ ప్రాంతం వద్ద రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి రైల్వే జీఆర్ పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి వయస్సు 35 సంవత్సరాలు ఉంటుందని, ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని రైల్వేజీఆర్ పోలీసులు చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రజాప్రశ్న
శనివారం 17 ఫిబ్రవరి 2024

# ప్రభుత్వ పథకాల పనితీరులో జిల్లాకు మొదటి స్థానం



అంతర్జాతీయ స్థాయిలో ఎక్కడ అమలు చేయని గొప్ప వ్యవస్థ రైతు భరోసా కేంద్రాల వ్యవస్థ


జిల్లా కలెక్టర్ కె. లక్ష్మీ శ

రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్ని సదుపాయాలను కల్పిస్తున్నాం

జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల పనితీరులో జిల్లాకు మొదటి స్థానం దక్కడం గర్వకారణం అని జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీ శ అన్నారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ ఆధర్వంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, అనుబంధ శాఖల అధికారులతో కలిసి జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతు భరోసా కేంద్రాలు, రైతులకు వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు, రాయితీ పై రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాల సరఫరా తదితర అంశాలపై విశదంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల పనితీరులో జిల్లాకు మొదటి స్థానం దక్కడం గర్వకారణంగా ఉంది అని వ్యవసాయ శాఖ వారికి అభినందలు తెలిపారు. జిల్లాస్థాయిలో వ్యవసాయ సలహా మండలి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాల గురించి రైతులు అవసరమైన సలహాలు, సూచనలు పొందే గొప్ప కార్యక్రమం అని అన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాల సరఫరా, ఉచితంగా విత్తనాల పరీక్షలు చేయడం వంటి సేవలు రైతులకు అందుబాటులోకి తీసుకురావడం అనే అంశం ఒక గొప్పచరిత్ర అని దేశ చరిత్రలోనే ఇలాంటి విప్లవం ఎన్నడూ జరగలేదనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి సహకారంతో జిల్లాలో రైతుల సంక్షేమం కోసం అవసరమైన అన్ని సేవలను అందించే అందించే దిశగా ఎల్లప్పుడు అండగా ఉంటానని, ఇంకా జిల్లాలో వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి స్థాయికి తీసుకురావాలని తెలిపారు. జిల్లాలోని రైతులకు ఇంకా ఏమైనా సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాలతో రుచికరమైన 100 రకాల వంటలు పుస్తకాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు కి అవసరమైన అన్ని సేవలను రైతులకు అందుబాటులో ఉంచామని జిల్లా కలెక్టర్ కి వివరించారు. రబీ ప్రధాన పంట అయినా వరి రెండు లక్షల ఎకరాల్లో సాగు అవుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి పంటకు 100% ఈ క్రాపింగ్, ఈకేవైసీ ప్రక్రియ పూర్తి అయిందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన పురుగుమందులను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబందిత జిల్లా అధికారులు వారి శాఖల ద్వారా అమలయ్యే పథకాలు గురించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సమీక్షలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథరామిరెడ్డి, జిల్లా సిరికల్చర్ అధికారి గీతారాణి, మైక్రో ఇరిగేషన్ శాఖ అధికారి సతీష్, నీటిపారుదల శాఖ అధికారి వెంకటరమణ, వ్యవసాయ సలహా మండలి సభ్యులు, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు బైబై చెబుదాం........!



పసుపు జెండాతోనే రాష్ట్ర ప్రగతి...!!!!

మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పాశిం సునీల్ కుమార్

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్ప డుతున్న వైకాపా ప్రభుత్వనికి తగిన గుణపాఠం చెప్పేందుకు, అరాచక పాలనకు ముగింపు పలికేందుకు ప్రజలు సిద్ధం కావాలని ఒక్క చాన్స్ ఇవ్వండి.రాష్ట్రా స్థితిగతులు మార్చుతానని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి పాతాలంలోకి నెట్టేశారని నియంత పాలనకు బుద్ధి చెబుదామని నాలుగేళ్ల పాలనలో ప్రజలు నరకం చూశారన్నారు. ఈ పర్యాయం జగన్‌కు బైబై చెప్పాలనిమాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో అక్రమాలు, అరాచకాలు, దౌర్జ న్యాలతో సాగిస్తున్న పాలనకు చరమ గీతం పాడాలని కోరారు. అన్ని వర్గాలను సైకో జగన్ మోహన్ రెడ్డి మోసం చేశారన్నారు. దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గూడూరు నియోజకవర్గంఅభివృద్ధి పసుపు జెండా తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు.

చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని కాపాడుకుందామని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ తేదేపా ఇన్చార్జి పాశిం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం ఆలేటిపాడు గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిషోర్నాయుడు ఆధ్వ ర్యంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ సీఎం జగన్ అధికారం కోసం ఎంతటి దుర్మార్గాని కైనా పాల్పడుతారని అన్నారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తే నియోజకవ ర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమం కోసం పనిచేస్తానని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరాచక పాలన గురించి వివరించి,సూపర్ సిక్స్ పథకంలో భాగంగా చంద్రబాబు నాయుడు రేపు అధికారంలోకి వస్తే.ప్రతి రైతుకు ఏటా 20వేల రూపాయలు అందిస్తారు. యువగలం కింద 20 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారు.యువగలం నిధి కింద నెలకు 3 వేల రూపాయలు అందిస్తారు.మహాశక్తి పథకం కింద మహిళలకు తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది చదువుతూ ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15 వేలు అందిస్తారు.ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీ కి నెలకు 1500 అందిస్తారు.దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తారు.మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారు అని తెలిపారు.కావున చంద్రబాబు నాయుడు ని గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లారెడ్డి రాజేశ్రెడ్డి, గుంపర్ల చిన్నారావు, కాపులూరు చెంచురామయ్య, రషీద్, కల్లూరు మణి, మోహన్ ఉన్నారు





